# అమ్మ

-గటుసు రవీందర్



దూరంగా ఒక అస్పష్ట రూపం క్రమేపి దగ్గరవుతుంది. ప్రేమతో మూర్తీభవించిన అమె రూపం చిర కాల పరిచయం వున్నట్లు అనిపి స్తుంది. ఆత్మీయత మమకారంతో నిండిన రూపం అమ్మలాగే వుంది. కానీ అమ్మఎందుకు రావాలి. నాకు గోరు ముద్దలు తినిపించడా నికా అవును, చాలా ఆకలిగా ఉంది అమెకు తెలుసనుకుంటా అందుకే వస్తుంది. అయినా నాకు ఆకలేస్తుం దని అమ్మకెలా తెలుసు. తెలియకుంటే అమ్మెందుకువుతుంది.

అమ్మ ఎలావుంటుందో నాకు తెలి యదే నాదగ్గరకే వస్తుందనుకుంటా. అమ్మతో చాలా కబుర్లు చెప్పాలి. అమె ఒడిలో పడుకుని జోలపాట వినాలి. ఆకలి వేస్తుందని చెప్పాలి. నాన్నను చూడాలని చెప్పాలి. నాన్న మీద కూర్చుని గుర్రం ఆట ఆడాలి. నాన్న వెంట షికారు వెళ్ళాలి. నాన్నతో చాక్‌లేట్ తెమ్మని చెప్పాలి. నాన్న ఎక్కడుంటాడో. నాన్నగూర్చి అమ్మకు తెలుసా తెలిస్తే నాకెందుకు చూపిం చదు. నాన్న లేకుంటే అమ్మతో చెప్పి నాన్నను కొనిపించమని చెప్పాలి.

వచ్చేది అమ్మేనా లేకుంటే అమ్మా లాంటి అమ్మానా. జీవితం కోసం జీవం కోల్పోయి నన్ను బ్రతికించడం కోసం అమె బ్రతకడం మర్చిపోయి అమె పస్తున్నా నాకు ప్రతీరోజు బువ్వ పెట్టేది. రేయింబవళ్ళు దొరల దగ్గర పాచీపని చేసి బక్కచిక్కిన అమ్మ ఇప్పుడు ఎక్కడుంది.

అమ్మా ఈ జీవితం భరించలేకపోతు న్నాను. ఫుట్‌పాత్‌లపై పడుకోవడానికి ఇక్కడ భయమేస్తుంది. రాత్రివేళ ఖాకీ టోపి వాళ్ళ ఎక్కడ దొంగతనం చెద్దా మని ఇక్కడున్నావురా అని బూటు కాళ్లతో తంతున్నారు. ఆకలి తట్టకో లేక, నీళ్లతో ఆకలి తీర్చుకుందామంటే ఈ మహనగరంలో అవి కూడా కరువై పోయాయి. అవి కొనుక్కోవడానికి డబ్బులు కావాలటమ్మ. అడుక్కుం దామనుకుంటే చేతులు చాపలేను పని చేసే వయసు లేదని పని ఇవ్వడం లేదు.

అమ్మా నాన్నలతో కార్లలో వెళ్లే పిల్ల లను చూస్తుంటే నీతో నాన్నతో కలసి అలావెళ్లాలనిపిస్తుందమ్మా. ఇక్కడ పెద్దపెద్ద మేడలున్నాయి. కాని నీవుండే గుడిసే చాలమ్మా చదుకోవాలనిపి స్తుంది. రాయాలనిపిస్తుంది. కాని నెర్రెలిచ్చిన చేతి వేళ్ళకు బలపం కూడా బరువునిపిస్తుంది. నున్నటి సిమెంట్ రోడ్లు ముళ్ళ బాటలా కనిపిస్తున్నాయి. పాముకరిస్తే చచ్చిపోతారంట. ఒక సారి చెత్తకుప్పలో చిత్తుకాగితాలు ఏరు తుంటే పాము కరసిందమ్మా బువ్వలే కుంటే వచ్చే నొప్పికంటే అందత బాధగా అనిపించలేదు. కాని ఆచేయి ఇప్పడు మొద్దుబారిపోయింది. అమ్మ నువ్వు స్వర్గం పోయినావట కదా. అది ఎంత దూరం వుంటుందో. అమ్మా మీ ఊరికి నన్ను కూడా తీసుకపోవా బువ్వలేకున్నా ఫరవాలేదు కాని నీ బుజ్జగింపు కావాలి నీవుండే దగ్గర ఏమీ గోడవచేయను. ఆకలేస్తుందని మళ్లీ ఎప్పడూ అడగను కాని నువ్వు కావాలమ్మా నన్ను మీ ఊరికి తీసుక పోవా.

బస్ స్టాప్‌లో తెల్లవారినా నిద్ర పోతూ అమ్మ తనకోసం వస్తుందని కలనే నిజంగా భావిస్తున్న పన్నేండేళ్ళ ఆ పసిహృదయం నిద్ర నుండి మేల్కొని అమ్మలేదని తెలిస్తేఆ హృదయం ఎన్ని ముక్కలవుతుంది. ఆ శోకసాగరాన్ని ఏతల్లి హృదయం ఆపగలుగుతుంది. అనాథ అని ఏసమాజం అతన్ని దగ్గ రకు తీసుకుంటుంది.

OO

